క్లుప్తంగా

గుడిపూరి సోమక్కకు నివాళి



గుడిపూరి సోమక్క చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన న్యాయవాది గుడిపూరి వెంకటేశ్వర్ రావు మాతృమూర్తి గుడిపూరి సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లు గురువారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గుడిపూరి సుధాకర్‌రావు, అరుణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం



అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న నాయకులు

చివ్వెంల : జాతీయ ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా అవార్డు పొందిన మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన రెగట్టె వెంకటరమణను గురువారం వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాస్‌రావు, షేక్ మౌలానా, చీకూరి దేవాంశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య సేవలు మరువలేనివి

సూర్యాపేట : ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడంలో అన్నపూర్ణపు రామచంద్రయ్య చేసిన సేవలు మరువలేనివని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రామచంద్రయ్య సంస్మరణ సభను గురువారం పట్టణంలోని త్రివేణి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సభకు మంత్రి హాజరై రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు దండా శ్యాంసుందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.సీతారామయ్య, మురళీమనోహర్, సుదర్శన్‌రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్‌రావు, నాతి సవిందర్, సుదగాని నాగేశ్వర్‌రావు, హమీద్ ఖాన్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా రక్త నమూనా సేకరణ



తిరుమలగిరిలో రక్తనమూనాలు సేకరిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని జంగాల కాలనీ, సుందరయ్యనగర్‌లో ఫైలేరియా రక్త నమూనాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం రాత్రి వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ కాటు ద్వారా సంక్రమిస్తుందని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతులకు నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరె ఆదాం అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుడికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ బి. వెంకన్న, కుంభం నాగరాజు, నర్సింగ వెంకన్న, లొడంగి నాగరాజు, సందీప్, యల్లయ్య, శ్రీకాంత్, నగేష్, నరేష్, శ్రీరాములు, రోషయ్య ఉన్నారు.

వెంకటమ్మకు నివాళి

అర్వపల్లికి చెందిన ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య తల్లి, సీనియర్ నాయకురాలు ఈదురు వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో గురువారం మృతురాలి కుటుంబాన్ని న్యాయవాది, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు యుగంధర్ పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సురేష్ తదితరులు ఉన్నారు.

సంతలో వసతులు కరువు

- తిరుమలగిరి సంతకు లక్షల్లో ఆదాయం సమకూరుతున్నా పట్టించుకోని నిర్వాహకులు
- మరుగుదొడ్లు, సీసీ కెమెరాలు, తాగునీరు లేక ప్రజలకు ఇబ్బందులు



తిరుమలగిరిలోని వారాంతపు సంతలో క్రయ విక్రయాలు చేస్తున్న వినియోగదారులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : దశాబ్దాల క్రితం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన సంతకు ఏళ్ల తరబడి ఆదరణ తగ్గడంలేదు. ప్రతి బుధవారం నిర్వహించే సంతకు ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. దీంతో సంతకు ఆదాయం కూడా బాగానే సమకూరుతుంది. కానీ నిర్వాహకులు మాత్రం సంతలో ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలతో పాటు నాగారం, తుంగతుర్తి, అర్వపల్లి మండలాల ప్రజలు.. అలాగే యాదాద్రి జిల్లా అడ్డగూడూరు, మోత్కూరు, గుండాల ప్రజలు, అలాగే జనగామ జిల్లా కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లోని సరిహద్దు గ్రామాల ప్రజలు సంతకు అధిక సంఖ్యలో వస్తుంటారు. దీంతో ప్రతి వారం సంత జనంతో నిండిపోతుంది. ఇంత రద్దీగా ఉండే సంతలో ప్రజలకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు అంటున్నారు.

ప్రతి సంవత్సరం రూ.18లక్షల ఆదాయం..

ప్రతి బుధవారం జరిగే సంతకు లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుంది. ప్రతి సంవత్సరం సంతలో తైబజార్‌కు రూ.12లక్షలు, మేకల క్రయ విక్రయాలకు రూ.6లక్షల ఆదాయం వస్తుంది. ఈ వారాంతపు సంతను సూర్యాపేట, జనగామ ప్రధాన రహదారి పక్క ఉన్న ప్రభుత్వ స్థలంలో కొనసాగిస్తున్నారు. కానీ అక్కడ వ్యాపారులకు, ప్రజలకు సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పలువురు వ్యాపారులు రోడ్డు పక్కనే తోపుడు బండ్లను ఏర్పాటు చేసుకుని విక్రయాలు జరుపుతున్నారు. ఫలితంగా రహదారిపై భారీగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. పలుమార్లు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. సంతలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం లేక వ్యాపారులు, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అలాగే ఎండాకాలం, వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంతలో మౌలిక వసతులు కల్పిస్తే తమకు ఎంతో మేలు జరుగుతుందని వ్యాపారులు, విక్రయదారులు అంటున్నారు.

దొంగల చేతివాటం..

ఈ సంతలో దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతి వారం సంతలో పదుల సంఖ్యలో సెల్ ఫోన్‌లు అపహరణకు గురవుతున్నాయి. కొన్ని సమయాల్లో మహిళల ఆభరణా లు, డబ్బులను కూడా దొంగిలిస్తున్నారు. గతంలో ఈ సంఘటనలపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా అందాయి. సంత రోజు తప్పనిసరిగా పోలీసులు మఫ్టీలో ఉండి దొంగలను పట్టుకోవాలని, అదే విధంగా సంతలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

వారాంతపు సంత ద్వారా మున్సిపాలిటీకి లక్షల రూపాయల ఆదాయం సమకూరుతుంది. సంతకు మహిళలు అధిక సంఖ్యలో వస్తున్నారు. వారి కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. అలాగే వ్యాపారులకు, విక్రయదారులకు మంచినీటి సౌకర్యం కల్పించాలి.

– పేరాల వీరేష్, తిరుమలగిరి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

ప్రతి బుధవారం జరిగే సంతలో తరచు దొంగతనాలు జరుగుతున్నాయి. సంతలో పలువురు దొంగలు సెల్‌ఫోన్లను అపహరిస్తున్నారు. పోలీసులు సంతలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. చోరీలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

– యాదగిరి, తిరుమలగిరి

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సైదులు

నాగారం : గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సైదులు హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నాగరాజు, శ్రీరాములు, గ్రామస్తులు యారాల రాంరెడ్డి, ఈదుల కిరణ్‌కుమార్, బోయిని లింగమల్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, చేపట్టబోయే పనుల గురించి చర్చించారు. ఈ సభలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, ఉపసర్పంచ్ ఎస్‌కె. సయ్యద్, పంచాయతీ కార్యదర్శి డి. నవీన్‌రెడ్డి, వార్డు సభ్యులు మన్నె మౌనిక, భాగ్యమ్మ, సుహాసిని, వీరస్వామి, ఉగ్గం శ్రీను, ఎస్‌కె. జానిపాష, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు, స్వరూప, గ్రామస్తులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం బీఆర్‌ఎస్ పార్టీదే



మాట్లాడుతున్న రఘునందన్‌రెడ్డి



మద్దిరాల : మాట్లాడుతున్న ఎస్‌ఏ.రజాక్

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ నెల 29న జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, పాలెపు చంద్రశేఖర్, అశోక్‌రెడ్డి, దూపటి రవీందర్, తెడ్డు భాస్కర్, దుంపల కృష్ణారెడ్డి, బత్తుల శ్రీను, సరిత, ప్రియలత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్ గెలుపునకు కృషి చేయాలి

మద్దిరాల : ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, గుడ్ల వెంకన్న, కన్న వీరన్నగౌడ్, ఆకుల ఉప్పలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఇళ్లు కట్టిస్తాం



గ్రామస్తులతో మాట్లాడుతున్న పటేల్ రమేష్ రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వెంటనే పేదలందరికీ ఇళ్లు కట్టించి ఇస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. నెమ్మికల్ గ్రామంలో దళిత బంధులో అక్రమాలు జరిగాయని ఆందోళన చేసిన పలువురిని గురువారం ఆయన కలిసి వాస్తవాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు దళిత బంధు, గృహలక్ష్మి పేరుతో బీఆర్‌ఎస్ ప్రజలను మోసం చేస్తోందన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు ఈ పథకాలను పంచుకొని అర్హులైన పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిలుముల గోపాల్ రెడ్డి, దండ అరవింద్ రెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మీనర్సు, గంపల కరుణాకర్, కొడిదల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నూతనకల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

నూతనకల్ : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. మద్యం, డబ్బు తరలిస్తున్న వారిని నియంత్రించడం కోసం ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ'ఏ'లోకి మార్చాలి

అర్వపల్లి : ముదిరాజ్‌లను బీసీ'డీ' నుంచి బీసీ'ఏ'లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బైరబోయిన మహరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్‌లకు ముదిరాజ్ బంధు ప్రకటించాలని కోరారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన



ఆత్మకూరులో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సిబ్బంది

ఆత్మకూర్ (ఎస్) : హనుమకొండ జిల్లాలో ఆత్మహత్యకు పాల్పడిన జూనియర్ అసిస్టెంట్ సతీష్ మృతికి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం పలువురు సిబ్బంది నిరసన తెలిపారు. కార్యాలయం జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిసెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లు నల్లబ్యాడ్జీలు ధరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడారు. రెండు నెలల నుంచి జీతాలు లేకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిందని, ఆర్థిక పరిస్థితుల కారణంగా సతీష్ ఆత్మహత్యకు పాల్పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జహంగీర్, సతీష్, సైదులు, కుసుమ, కారుణ్య, మహేష్, యాకుబ్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

అర్వపల్లి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన వీఆర్ఏలకు రెండు నెలలుగా వేతనాలు రావడంలేదని, వెంటనే వేతనాలు చెల్లించి ఆదుకోవాలని వీఆర్ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర కోకన్వీనర్ దాసరి వీరన్న విజ్ఞప్తి చేశారు. గురువారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులతో హనుమకొండ జిల్లా దామెర మండలంలో జూనియర్ అసిస్టెంట్ సతీష్ ఆత్మహత్యకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బుంగ చరణ్‌రాజ్, మాదాసు నర్సింహ, ఈదుల బాలస్వామి, కొండ్ర నరసింహ, చిత్తలూరి స్వామి, మమత, మౌనిక, వెంకన్న, రాములు, యాదయ్య పాల్గొన్నారు.

డీటీఎఫ్ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 5వ రాష్ట్ర విద్యా, విజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఆనంద్‌భాస్కర్ కోరారు. గురువారం గుండెపురి పాఠశాలలో మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల డీటీఎఫ్ పోరాటాలు చేస్తోందని అన్నారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగే రజతోత్సవ సభలకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.సోమయ్య, రామారావు, లక్ష్మణ్‌నాయక్, స్వరూప, మహేష్, నరేష్, వెంకటేశ్వర్లు, ఉమారాణి పాల్గొన్నారు.

విజిలెన్స్, మానిటరింగ్ మెంబర్‌కు సన్మానం

తిరుమలగిరి : ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ కందుకూరి లక్ష్మయ్య, గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్‌లను గురువారం బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతి నిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, సందీప్ నేత, బాబు, షకీల్, రాములు, సురేష్, రవీందర్, దానియల్, కౌన్సిలర్లు పత్తెపురం సరిత, గిలకత్తుల ప్రియలతారాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రుద్రాభిషేకం

చివ్వెంల : ఉండ్రుగొండ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలోని ఉమామహేశ్వర స్వామి వారికి బాద్రపదమాస శివరాత్రి సందర్భంగా గురువారం రుద్రాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు బ్రహ్మశ్రీ మనోహర శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ చకిలం క్రిష్ణకుమార్, బందకవి క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.



రుద్రాభిషేకం చేస్తున్న వేదబ్రాహ్మణులు

రైతు సంఘం నాయకుడి విగ్రహం ఆవిష్కరణ

పెన్‌పహాడ్ : రైతు సంఘం నాయకుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మామిడి చిన వెంకులు సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారంలో చిన వెంకులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మామిడి వెంకన్న, దంతాల వెంకన్న, తూముల ఇంద్రసేనారావు, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అంగవైకల్య నిర్మూలనకు కృషి చేయాలి

నూతనకల్ : అంగవైకల్యం కలిగిన పిల్లలకు ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించి అంగవైకల్య నిర్మూలనకు కృషి చేయాలని ఫిజియోథెరపీ డాక్టర్ కృష్ణ అన్నారు. గురువారం మండల రీసోర్స్ భవనంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్ల లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంగవైకల్య నివారణకు ఉపయోగపడే పలు ఎక్సర్‌సైజ్‌లు చేసి చూపించారు. పిల్లల తల్లిదండ్రులు ఇంటి వద్ద క్రమం తప్పకుండా ప్రతి రోజు ఎక్సర్‌సైజ్‌లు చేయిస్తే అంగవైకల్యాన్ని జయించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో గురువారం పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలోకి చేరిన వారిలో మంగదుడ్ల శంకర్, చానాల శ్యాంరెడ్డి, ఈర్ల సోనయ్య, తన్నీరు మహేష్, జాల సైదులు, దేవులపల్లి ఉమకర్‌రెడ్డి, జిట్టబోయిన రాజమల్లుతో పాటు 50 మంది యువకులు ఉన్నారు. దీంతో రాజేందర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, శ్యాంరెడ్డి, బొల్లం బాలరాజు, బింగి బాలరాజు, సిద్ది రాము, బొల్లం వెంకన్న, మద్ది ఉజిత్, విక్రం, హరీష్‌రెడ్డి, నరేష్, కోటేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల పాఠశాలల్లో గురువారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మలను అందంగా పేర్చి ఆడి పాడారు.

– సాక్షి నెట్‌వర్క్



నాగారం : పసునూర్ మోడల్‌స్కూల్‌లో బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు



సూర్యాపేటటౌన్ : జీఆర్ వివేకావాణి స్కూల్‌లో..



జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో..



నాగారంలోని ప్రాథమిక పాఠశాలలో..



సూర్యాపేటటౌన్ : కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..



అర్వపల్లిలోని విజ్ఞాన్ పబ్లిక్‌స్కూల్‌లో..



సూర్యాపేట రూరల్ : శాస్త్ర పాఠశాలలో..



ఆత్మకూర్ (ఎస్) : దాచారంలో..



జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో..



నూతనకల్ : పెద నెమిల పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి

- కాసా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్.ప్రేమ్‌కుమార్

తుంగతుర్తి : సమాజంలో నెలకొని ఉన్న ప్రస్తుత సమస్యలపై రాజకీయ నాయకులు అవగాహన కలిగి ఉండాలని కాసా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్.ప్రేమ్‌కుమార్ అన్నారు. ప్రస్తుత సమస్యలపై గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర స్థాయి రాజకీయ నాయకులకు అవగాహన కల్పించి మాట్లాడారు. సమస్యలకు కారణాలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. అణగారిన వర్గాలపై వివక్షను అడ్డుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు వర్తించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య మండలి సమైక్య అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య, నాయకులు నాగేందర్, కిమ్యా, రమేష్, బాబు, మల్సూర్, నాగేశ్వర్‌రావు, వెంకన్న, భాగ్యమ్మ, అచ్చమ్మ, సరిత, ధనమ్మ, నీలమ్మ, వెంకన్న, భద్రు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ కార్యదర్శిగా మల్లేష్

భానుపురి : బహుజన సమాజ్ పార్టీ గురువారం పలు కమిటీలను ప్రకటించింది. రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేటకు చెందిన బుడిగ మల్లేష్‌యాదవ్ నియమితులయ్యారు. అలాగే సూర్యాపేట మండల అధ్యక్షుడిగా ధరావత్ హుస్సేన్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా అనంతుల లింగయ్యయాదవ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా మధుమహదేవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుడిగ మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.